**11–08–2020**

**అమరావతి**

# రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

**అమరావతి:**

**కోవిడ్ నివారణా చర్యలపై వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని శ్రీ నరేంద్రమోదీ వీడియో కాన్ఫరెన్స్**

**పాల్గొన్న ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్**

**వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న హోంమంత్రి మేకతోటి సుచరిత, డిప్యూటీ సీఎం ఆళ్లనాని, సీఎస్ నీలం సాహ్ని, డీజీపీ గౌతం సవాంగ్, వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్‌చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి తదితరులు**

**25లక్షలకు పైగా పరీక్షలు చేశాం : సీఎం**

**ప్రతి పదిలక్షలమందికీ 47,459 మందికి పరీక్షలు చేశాం :**

**మరణాలు రేటు 0.89శాతం గా ఉంది :**

**క్లస్టర్లలోనే 85 శాతం నుంచి 90శాతం వరకూ పరీక్షలు చేస్తున్నాం :**

**సాధ్యమైనంత త్వరగా పాజిటివ్ కేసులను గుర్తిస్తున్నాం :**

**ఇలా చేయడంవల్ల మరణాలను అదుపులో ఉంచే అవకాశం ఉంటుంది :**

వైద్య సదుపాయం అందించడమే కాకుండా, ఐసోలేషన్ చేస్తున్నాం :

కోవిడ్ వచ్చేనాటికి వైరాలజీ ల్యాబ్ కూడా లేదు :

ఇప్పుడు ప్రతి పదిలక్షలమందికి 47వేలకుపైగా పరీక్షలు చేస్తున్నాం :

ప్రతి జిల్లాల్లో ల్యాబ్‌లు ఉన్నాయి :

టెస్టుల విషయంలో స్వావలంబన సాధించాం :

దాదాపు 2 లక్షలమంది వాలంటీర్లు క్షేత్రస్థాయిలో కోవిడ్ నివారణా చర్యల్లో పాల్గొంటున్నారు :

అవసరమైన వారికి అందరికీ టెస్టులు చేస్తున్నాం :

ప్రతిరోజూ 9వేల నుంచి 10వేల కేసులు నమోదువతున్నాయి :

138 ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులను కోవిడ్ ఆస్పత్రులుగా వినియోగిస్తున్నాం :

దాదాపు 37వేలకుపైగా బెడ్లు ఉన్నాయి :

109 కోవిడ్‌కేర్ సెంటర్లు ఉన్నాయి, 56వేలకుపైగా బెడ్లు ఉన్నాయి :

గతంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆక్సిబెడ్లు కేవలం 3286 మాత్రమే ఉండేవి :

ప్రస్తుతం 11వేలకుపైగా ఉన్నాయి :

గడచిన మూడు నెలల్లో దాదాపు 7వేలకు పైగా బెడ్లు సమకూర్చుకున్నాం :

అలాగే హెల్ప్ డెస్క్‌లను పెట్టాం :

పేషెంట్లను త్వరగా అడ్మిచేయించడానికి వీరు సహాయపడుతున్నారు :

ప్రతి మండలంలో 108 అంబులెన్స్ ఉన్నాయి :

**కోవిడ్‌కు ముందు 108 అంబులెన్సులు 443 ఉంటే, కోవిడ్ సమయంలో మరో 768 అంబులెన్స్‌లు సమకూర్చుకున్నాం :**

**108, 104లు కలిపి కొత్తగా 1088పైగా తీసుకొచ్చాం :**

**పొరుగు రాష్ట్రాల్లో ఉన్నట్టుగా మహా నగరాలు మాకు లేవు, ఆ నగరాల్లో ఉన్నట్టుగా భారీ మౌలికసదుపాయాలు ఉన్న ఆస్పత్రులూ లేవు :**

**రాష్ట్రంలో వైద్యసదుపాయాలను గణనీయంగా మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నాం :**